# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :47 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 09-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత!

హైదరాబాద్ : కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత సోదరి నివేదితకు పార్టీ టికెట్ దాదాపు ఖరారయ్యింది. అ అయితే ఉగాది తర్వాత నివేదిత పేరును అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలిసింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలపై ఆదివారం నాడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. కంటోన్మెంట్ అభ్యర్థిగా ఎవరిని బరిలో దించాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. ఈ భేటీలోనే బిఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థిని నివేదితగా ఖరారు చేశారు.దివంగత ఎంఎల్ఎ లాస్య నందిత సోదరి నివేదిత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎంఎల్ఎగా ఉప ఎన్నికలలో ఉంటానని గత నెలలోనే చెప్పారు. ఈ విషయంపై కెసిఆర్ చర్చిస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా సాయన్న కుటుంబం ఎంఎల్ఎగా బరిలో ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. అన్ని పార్టీలు ఉపఎన్నికను ఏకగ్రీవం కోసం సహకరించాలని ఆమె కట్టుబడి ఉంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం నారాయణ శ్రీ గణేశ్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్...

## మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు



న్యూఢిల్లీ,ఏప్రిల్8: ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేడు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాం÷-జగైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ఎ÷-లాన్ చేసింది కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగు తుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు‘ అని న్యాయవాది జోయబ్ హొస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హొస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.


# పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి



హైదరాబాద్: పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు (హరీశ్‌రావు) డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర రూ. 6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉంటే రైతులను అవమానించడమే అవుతుందని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.‘తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల్లో 20,829 ఎకరాల్లో ఈసారి రైతులు పొద్దు తిరుగుడు పువ్వు పంట పండించారు. ఈ పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదని నేను ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రభుత్వానికి లేఖ రాశాను. దానికి స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మద్దతు ధర అయిన రూ. 6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పువ్వు పంటను కొనుగోలు చేసినట్లు హామీ ఇచ్చారు. దాని ప్రకారమే మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే రైతుల నుంచి వచ్చిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయకుండా, కేవలం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సేకరించాలనుకున్న మేరకే కొనుగోలు చేశారు. మిగిలిన పంటను ప్రస్తుతం కొనుగోలు చేయడం లేదు. దీంతో 75 శాతం పంటను రైతులు చాలా తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవాల్సి వస్తోంది.రాష్ట్రంలో 1,65,800 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పంట దిగుబడి వస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తన నిధులతో కేవలం 37,300 క్వింటాళు మాత్రమే కొనడానికి అంగీకరించింది. మార్కెట్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో, వారు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం మాత్రమే సేకరణ జరిపారు. మొత్తం పంటలో కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మిగిలిన 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్లూ రైతులు పండించిన చివరి గింజ వరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి, పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన తర్వాత మీకు గుర్తు చేస్తున్నాను.ఈ సారి కూడా రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర రూ. 6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉంటే రైతులను అవమానించడమే అవుతుందని మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం ముందుకు వచ్చి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు కేవలం నాలుగైదు వేలకే తమ పంట అమ్ముకుని నష్టపోవాల్సి వస్తోంది. మీరే స్వయంగా వ్యవహరించి పొద్దు తిరుగుడు పువ్వు పంటను మొత్తం కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి, రైతులు ఆదుకోవాలని కోరుతున్నాను.’ అని లేఖలో సూచించింది.

# ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారా ?

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన కమ్యూనిటీల హక్కుల పరిరక్షణలో మోడీ విఫలమయ్యారని కాంగ్రెస్ మండిపడింది. సోమవారం బస్తర్‌లో ప్రధాని మోడీ ర్యాలీకి తీసుకెళ్లడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. మోడీ ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమాన్ని కార్పోరేట్ శక్తుల స్నేహానికి బలిచేశారని అన్నారు. దేశానికి ఊపిరితిత్తులుగా పరిగణించబడే దట్టమైన, అధిక జీవవైవిధ్యం కలిగిన హస్డియో అరణ్య ప్రదర్శన ప్రధాని మోడీ ‘ప్రియమైన బంధువు’ అనీ ఎంటర్‌ప్రైజెస్ నుండి ముప్పు పొంచి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారం ఉన్న సమయంలో ప్రస్తుత ప్రాంత సంరక్షణ దృష్ట్యా ఈ అడవిలోని 40 బొగ్గు బ్లాక్‌లను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ రద్దు చేసిందని అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఉత్తర్వులను రద్దు చేసిందని, ఆదివాసీలు, సామాజిక కార్యకర్తల ఆందోళనలను పెట్టి బొగ్గు బ్లాకులను అదానీకి చెందిన పార్సా కోల్ బ్లాక్‌కు మైనింగ్‌ను అప్పగించిందని అన్నారు.హస్డియో అరణ్య విధ్వంసం వల్ల ఆదివాసీల జీవనోపాధికి పూడ్చలేని నష్టం వాటిల్లుతోందని, అలాగే పర్యావరణం, వన్యప్రాణులకు తీవ్ర నష్టం కలుగుతోందని అన్నారు. ఇప్పటికే ఏనుగులు మనుషులపై దాడి చేస్తానని, ఈ ఘర్షణ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు. దీనితో ఛత్తీస్‌గఢ్‌లోని ఆదివాసీల శ్రేయస్సును బిజెపి, మోడీ నిర్దయగా ప్రమాదంలో పడేశారో అర్థమౌతోందని అన్నారు.మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రూపొందించి, ప్రారంభించిన నాగర్నార్ స్టీల్ ప్లాంట్‌ను అక్టోబర్‌లో ప్రధాని మోడీ ఆర్భాటంగా ప్రజలకు అంకితం చేశారు. రూ. 23,800 కోట్ల ప్లాంట్‌తో బస్తర్‌లో అభివృద్ధి వేగవంతమౌతుందని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రజలు అశించారని అన్నారు. వాస్తవానికి, 2020 నుండి బిజెపి ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయడానికి యత్నిస్తోందని, తమ సన్నిహితులకు 50.79 శాతం మెజారిటీ వాటాలను విక్రయించాలని నిర్ణయించుకుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో హోం శాఖ మంత్రి అమిత్‌షా బస్తర్‌లో ప్రారంభమైనప్పుడు ఈ ప్లాంట్‌ను ప్రైవేట్‌గా పరం చేయబోమని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఆ హామీకి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని. ఈ స్టీల్ ప్లాంట్‌ను తన కార్పోరేట్ స్నేహితులకు విక్రయించలేదని బిజెపి ఎలాంటి ఆధారాలు చూపలేదని అన్నారు.గిరిజన సంఘాల దశాబ్దాల పోరాటానికి ముగింపు పలుకుతూ.. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రాత్మక దేశంలో హక్కుల చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఆదివాసీలకు స్థలాలపై హక్కులు పొందేందుకు సుగమమైంది. అయితే ప్రధాని మోడీ సంరక్షణ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంపదను కార్పోరేట్ స్నేహితులకు దోచిపెట్టేందుకే ఈ చట్టసవరణలని స్పష్టమైందని అన్నారు.ప్రధాని మోడీ ఇప్పటికైనా ‘జల్ -జంగిల్- జమీన్’ (నీరు-అడవులు-భూమి)’ నినాదాలు ఆపి, ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రధాని మోడీ ఈ ప్రశ్నలపై మౌనం వీడాలని అన్నారు.



# రేవంత్ ఇంటి సమీపంలోనే డెన్



హైదరాబాద్,ఏప్రిల్8: రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇది ఓ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్ రావుదిగా తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందం డెన్ గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోంది. సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించినట్లు చెబుతున్నారు. ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే నవీన్ రావు గెస్ట్ హౌస్ మేలని.. ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో నవీన్ రావును దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్సల్టెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని.. బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది.ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమా చారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణ లున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభు త్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మార్చి 28న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

### కర్నాటకలో భారీగా నగదు పట్టివేత

బెంగళూరు,లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కర్ణాటకలో భారీగా అక్రమ నగదు, బంగారం బయటపడటం తీవ్ర కలకలం రేపింది. బళ్లారిలో ఓ వ్యాపారి ఇంట్లో పోలీసులు సోదాలు జరపగా.. రూ. 7.6 కోట్ల నగదు, బంగారు, వెండి ఆభరణాలను గుర్తించారు. బళ్లారిలో హవాలా కార్యకలాపాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం రావడంతో బ్రూస్‌పేట్ పోలీసులు రంగంలోకి దిగారు. స్థానిక ఆభరణాల వ్యాపారి నరేశ్ సోనీ ఇంట్లో ఆకస్మిక సోదాలు చేపట్టారు. లెక్కల్లోకి రాని భారీ నగదు, ఆభరణాలను గుర్తించారు.

# విద్వేషం,శతృత్వం,హింస ఏ మత బోధనల్లోనూ భాగం కాదు



జోహెన్స్ బర్గ్ : విద్వేషం, శతృత్వం, హింస ఏ మత బోధనలలోనూ భాగం కాదని మహాత్మాగాంధీ మనవరాలు, దక్షిణాఫ్రికా శాంతి కార్యకర్త ఎలా గాంధీ పేర్కొన్నారు. మతం పేరుతో ఈ చర్యలను ప్రోత్సహించే హిందూ విశ్వాసాలను వ్యక్తిగత కారణాలతో తప్పుగా విశ్లేషిస్తున్నారని, అలాంటి వారికి దూరంగా ఉండాలని. విభజనలు, విద్వేషాలను రెచ్చగొట్టే అటువంటి శక్తులను ప్రతిఘటించాలని ఆమె ఉంది. ఈ చర్యలు హిందూ ముస్లింల మధ్య విభజనలను సృష్టించడంతో పాటు గాంధీజీని, తనను హిందూ కమ్యూనిటీ నుండి వేరుచేయడానికి ప్రయత్నమని గాంధీ సూచించారు.ఫీనిక్స్ సెటిల్‌మెంట్ దర్బాన్‌లో నిర్వహించిన సర్వమత సమావేశంలో గాంధీ డెవలప్‌మెంట్ అండ్ ఫీనిక్స్ సెటిల్‌మెంట్ ట్రస్ట్ ఉద్దేశపూర్వకంగా హిందూ ప్రార్థనలను విడిచిపెట్టిందన్న సోషల్‌మీడియా పోస్టులపై ఆమె పైవిధంగా స్పందించారు. దర్బన్, జోహెన్స్ బర్గ్‌లోని టోల్‌స్టాయ్‌లలో మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీ ఈ సమావేశాలను కలిగి ఉంది. అప్పటి నుండి ప్రతి ఏడాది నిరవధికంగా సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుతం ఎలా గాంధీ ఫీనిక్స్ సెటిల్‌మెంట్ ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.మన విశ్వాసాలు, మత గ్రంథాలు తమను మంచి మార్గంలో నడిచేందుకు, ప్రజలపై దయ, ప్రేమను రూపొందించారని అన్నారు. వాస్తవికంగా బహిరంగంగా వెల్లడించడం చాలా ముఖ్యమని, ప్రస్తుతం జరుగుతున్న దుశ్చర్యలను అరికట్టడాన్ని ఎలా పోస్ట్ చేసారు. ఆ కార్యక్రమంలో హిందూ ప్రార్థనలను పఠించాలని పలువురు హిందూ నేతలను ఆహ్వానించారని, కానీ వారు ఆహ్వానాన్ని తిరస్కరించారని అన్నారు. 120 సంవత్సరాలలో ఉద్దేశపూర్వకంగా ఓ కమ్యూనిటీని విడిచిపెట్టారని ఎప్పుడూ నిందించలేదని అన్నారు.

# ఎంత మందిని జైల్లో వేస్తారు? యూట్యూబర్‌లకు సుప్రీంకోర్టు అండ



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ సుప్రీంకోర్టు(సుప్రీం కోర్ట్) కీలక తీర్పును ఇచ్చింది. తమిళ యూట్యూబర్ సత్తై దురై మురుగన్ కు బెయిల్ మంజూరీని సమర్థిస్తున్నట్లు కోర్టు ప్రదర్శన. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై 2021లో యూట్యూబర్ మురుగన్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ కేసులో అతణ్ణి అప్పట్లో అరెస్టు చేశారు.

ఇవాళ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును ఇచ్చింది. ఆరోపణలు చేస్తున్నారు కాదా అని, ఎన్నికలకు ముందు యూట్యూబర్లను జైల్లో పెడితే, అలా ఎంత మందిని అరెస్టు చేయాల్సి ఉంటుందని సుప్రీం ప్రశ్నించింది. తన అభిప్రాయాలను, నిరసనను వ్యక్తం కోసం మురుగన్ తన స్వేచ్ఛను దుర్వినియోగం చేయలేదని కోర్టు ప్రవేశపెట్టింది.గడిచిన 2.5 ఏళ్లుగా మురుగన్ బెయిల్‌పైనే ఉన్నార’ని, అతని బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన’ను తాము కొట్టిపారేస్తున్నామ’ని సుప్రీం బెంచ్ నివేదిక. తమిళనాడు రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాది ముఖుల్ రోహత్గీ వాదించారు.స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ మురుగన్‌ను అక్టోబర్ 2021లో అరెస్టు చేశారు. 2021 నవంబర్‌లో మద్రాసు హైకోర్టు అతనికి బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత హైకోర్టులోని డివిజన్ బెంచ్ ఆ బెయిల్‌ను రద్దు చేసింది. అయితే 2022లో సుప్రీంకోర్టు ఆ యూట్యూబర్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరీ చేసింది. అప్పటి నుంచి అతను ఆ బెయిల్‌పైనే ఉన్నాడు.

## సంపాదకీయం

మంగళవారం 09-04-2024

# బంగ్లాదేశ్‌లో ఊపందుకున్న భారత్ బాయ్‌కాట్

బంగ్లాదేశ్‌లో ఊపందుకున్న భారత్ బాయ్‌కాట్2024 జనవరిలో జరిగిన ఎన్నికల్లో హసీనా ప్రారంభించిన పార్టీ బంగ్లాదేశ్‌లో ఐదోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రధానిగా షేక్ హసీనా మరోసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. భరత్ బహిష్కరణ ఎ బంగ్లాదేశ్‌లో ఊపందుకున్న భారత్ బాయ్‌కాట్‌ఉన్నట్టుండి బంగ్లాదేశ్‌లో 'బాయ్‌కాట్ భారత్?' నినాదం ఊపందుకున్నది. ఈ నినాదానికి మద్దతుగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను కొనకూడదు, వాడకూడదని బంగ్లాదేశ్ ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. నిన్నమొన్నటి దాకా భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించిన బంగ్లా ఉన్నట్టుండి వ్యతిరేకత దిశగా పయనిస్తున్నది. కారణాలేమైనా భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బంగ్లా అవలంబిస్తున్న తీరు అధికార బీజేపీపై ఏటువంటి ప్రభావం చూపిస్తుందోనన్న ఆందోళన ఇప్పుడు వ్యక్తమవుతోంది. అసలు బంగ్లాలో భారత్‌కు వ్యతిరేక పరిస్థితులకు దారితీసిన కారణాలేమిటో చూద్దాం. భరత్ బహిష్కరణ ఎ 2024 జనవరిలో జరిగిన ఎన్నికల్లో హసీనా ప్రారంభించిన పార్టీ బంగ్లాదేశ్‌లో ఐదోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రధానిగా షేక్ హసీనా మరోసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా వేదికగా మొదలైన ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఇప్పుడు ఆ నినాదం ఒక ఉద్యమంగా మారింది. బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుంటున్నదని, తమ సొంత ప్రయోజనాల కోసమే షేక్ హసీనాను మళ్లీ ప్రధానిగా చేశారంటూ ఐరోపా, అమెరికాలో ఉంటున్న ప్రవాస బంగ్లాదేశీయులు ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. బంగ్లాదేశ్ ఉనికికి కారణం భారతదేశం. వారి ఆశలకు, ఆకాంక్షలకు తగ్గట్టు బంగ్లాదేశ్‌ను ఏర్పాటుచేసిన భారత్ అంటే.. ఆ దేశీయుల్లో ప్రత్యేకమైన అభిమానం ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. భారత్‌తో కలిసి ఎక్కువ భూ సరిహద్దులు కలిగి ఉన్న ఈ దేశ వాణిజ్య అవసరాల కోసం భారత్‌పైనే ఆధారపడుతోంది. అంతేకాదు.., భారత్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన దేశంగా పేరున్నది. అలాంటి దేశంలో ఇప్పుడు కొత్తగా 'బాయ్‌కాట్ భారత్' అన్న నినాదం ప్రారంభం కావడమే కాదు, అంతకంతకూ విస్తరిస్తున్నది. దీనికి కారణమేమిటి? దీని వెనుక ఉన్నదెవరు? ఇప్పుడే ఈ వ్యవహారం తెరమీదికి రావడానికి కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన ఈ దుష్ప్రచారానికి మద్దతుగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను కొనడం లేదు, వాడకూడదని బంగ్లాదేశ్‌లోని ప్రజల ప్రచారకులు కోరుతున్నారు. ప్రస్తుతం పారిస్‌లో ఉంటున్న బంగ్లాదేశీ వైద్యుడు పినాకీ భట్టాచార్య ఈ ఆన్‌లైన్ ఉద్యమానికి తెర తీసినట్టుగా తెలుస్తున్నాడు. ప్రవాసీ బంగ్లాదేశీయుల పిలుపుతో బంగ్లాలోని కొన్ని సంఘాలు ఈ నినాదానికి తమ మద్దతు తెలియజేయడంతో అక్కడి ప్రతిపక్ష పార్టీ బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) దీన్ని రాజకీయాస్త్రంగా మార్చుకుంది. 'బాయ్‌కాట్ భారత్' నినాదాన్ని అందిపుచ్చుకొని ప్రధాని షేక్ హసీనా భారత్ అవసరాల కోసమే పనిచేస్తున్నట్లు ప్రచారాన్ని షురూ చేశారు. తమ వాదనకు బలం చేకూరేలా వారు కొన్ని వాదనలను వినిపిస్తున్నారు. అందులో ముఖ్యమైనది తాజాగా ముగిసిన బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికలు. ఇవి అత్యంత వివాదాస్పదమైనవిగా ముద్రపడ్డాయి. ఎన్నికలను ప్రతిపక్షాలు బహిష్కరించడంతో హసీనా ప్రధానిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆమె విజయం సాధించారన్న వార్తలు వచ్చిన వెంటనే.. భారత ప్రధాని మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలుపడం, మద్దతును ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. ఇదిలా ఉంటే, బంగ్లాదేశ్‌లో 'బాయ్‌కాట్ భారత్' ఉద్యమం ప్రజలలో కాకుండా రాజకీయ ఎజెండాతోనే ప్రారంభమైనట్టుగా ప్రముఖ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ వ్యవహారం ట్రెండింగ్‌లో కొనసాగడమే తప్ప వాస్తవంగా ఈ అంశానికి బంగ్లా ప్రజల నుంచి ఎటువంటి మద్దతు లేదని కొందరు చెబుతున్నారు. 'బాయ్‌కాట్ ప్రధాని భారత్' ఉద్యమంపై ఆ దేశ షేక్ హసీనా తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇండియా నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులను 'బాయ్‌కాట్ చేయాలంటే ప్రతిపక్ష బీఎన్‌పీ నేతలు తమ భార్యల చీరల పోటీ కాల్చేయాలి' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతల భార్యలు భారత్‌కు వెళ్లి భారీ సంఖ్యలో చీరలు కొనుగోలు చేయడం, వాటిని బంగ్లాదేశ్‌లో విక్రయించడాన్ని తాను మాశానని చెప్పిన ప్రధాని షేక్ హసీనా వాటలో మీరు కాల్ చేస్తారా? 'భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న మసాలాలు.. ఉల్లిపాయలు.. అల్లం.. వెల్లుల్లి లాంటివి లేకుండా విపక్ష నేతలు.. వారి కుటుంబాలు తమ వంటలను తయారుచేసుకొని తినాలి' అని చు రక లంటించారు. అయితే, ఇక్కడే మరో మనం ప్రస్తావించాలి. మాల్దీవుల్లోనూ భారత వ్యతిరేక నినాదంతో మహ్మద్ మూయిజ్జు అక్కడ అధికారంలోకి వచ్చారు. తాజాగా బంగ్లాదేశ్‌లోనూ కొంతమంది భారత వ్యతిరేకశక్తులు అమలు చేయడానికి సిద్ధమైనట్టు ఇదేతరహా వ్యూహాన్ని స్పష్టంగా తెలుస్తున్నది. ఇదిలా ఉంటే రంజాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌కు 50 వేల టన్నుల ఉల్లిగడ్డలను పంపాలని భారత్ నిర్ణయించడం.

# జైలా, బెయిలా, బీజేపీయా?

హైదరాబాద్,ఈ నెల 4వ తేదీ నాటి పత్రికలలో ఒక శీర్షిక చాలామందిని ఆకర్షించి ఉంటుంది. అది, 'జైలా, బెయిలా తేల్చుకోండి' అన్నది. ఆ ప్రకటన చేసిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆయన అంతకుముందు 3వ తేదీన తమ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి లోక్‌సభ ఎన్నికల గురించి మాట్లాడుతూ అవినీతి ప్రస్తావన చేశారు. అవినీతిపరులపై చర్యలకు తాను కట్టుబడి ఉన్నానంటూ, దేశంలో అవినీతిపరులకు రెండే అవకాశాలున్నాయని, వారు జైలా, బెయిలా అనేది తేల్చుకోవాలని సూచించారు. అయితే, అవినీతిపరులని భావించేవారికి మూడో అవకాశం కూడా ఉందని చెప్పటం ఆయన మరిచిపోయినట్టున్నారు. అది, బీజేపీలో చేరటం. సదరు అవకాశం స్వయంగా ఆ పార్టీ ప్రభుత్వం కల్పించినటువంటిదే. దేశవ్యాప్తంగా అవినీతి ఆరోపణలకు గురై, ఈడీ, సీబీఐ, ఐటీ కేసులను ఎదుర్కొంటున్న అనేకులు బీజేపీలో చేరగానే ఏ విధంగా కేసుల నుంచి విముక్తి పొందుతున్నారో, లేదా పార్టీకి భారీగా ఎన్నికల బాండ్లను సమర్పించుకోగానే కేసుల ఒత్తిడి లేకుండాపోతున్నదో చూపే పరిశోధనాత్మక కథనాలు వరుసగా వెలువడుతున్నాయి. ఈ మూడో అవకాశం ఎట్లాగూ అందరికీ తెలిసిందే గనుక తాను మళ్లీ ప్రత్యేకంగా ప్రకటించటం ఎందుకని ఆయన ఊరుకున్నట్టున్నారు. బహుశా అది కూడా నిజం కాకపోవచ్చు. జైలా, బెయిలా తేల్చుకోండి అని ప్రత్యక్షంగా హెచ్చరించటంలోని పరోక్ష ఉద్దేశం.. 'మీకు మూడో అవకాశం కూడా ఒకటున్నది, అదేమిటో మీకు తెలుసు, కనుక దానిని ఎంపిక చేసుకొని సుఖంగా ఉండండి' అని చెప్పటం మోదీ వంటి వ్యూహకర్త పరమోద్దేశం అయి ఉండాలి. అవినీతిపరులు జైలుకు పోయినా, లేక బెయిల్ పొందినా బీజేపీకి కలిగే లాభం ఏమున్నది గనుక. అవినీతి నిర్మూలన, అవినీతిపరులకు శిక్షలు మోదీ ఉద్దేశం అయి, అందుకాయన నిజంగానే కట్టుబడి ఉంటే తన పరిపాలనా పద్ధతి మరొక విధంగా ఉండేది. ఆయన 2014లో జాతీయ రాజకీయాలలో ప్రవేశించి బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం చేసినప్పుడు చేపట్టిన ప్రచారాంశాలలో ఒకటి అవినీతిని అరికట్టడం. అప్పుడాయన ఎక్కడికి వెళ్లినా సభలలో 'న ఖావూంగా, నా ఖానే దూంగా' (తినను, తిననివ్వను) అని దృఢంగా ప్రకటిస్తూ దేశ ప్రజలకు వాగ్దానం చేసేవారు. ఆ మాట ప్రజలను బాగా ఆకట్టుకోవటానికి ఒక కారణం ఉంది. అంతకుముందు 2004 నుంచి 2014 వరకు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, యూపీఏ భాగస్వామ్య పక్షాలపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. బొగ్గు గనులు, 2జీ స్పెక్ట్రం కుంభకోణాల వంటివి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాన్ని కుదిపేశాయి. వ్యక్తిగతంగా ప్రధాని మన్మోహన్ నీతిపరుడని చెప్తూ, ఆ ప్రతిష్ట పేరుతో ఆయన ప్రభుత్వ అవినీతిని కప్పిపెట్టజూశారు గానీ అది ప్రజల దృష్టిలో చెల్లుబాటు కాలేదు. బోఫోర్స్ కేసు సందర్భంలో అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ వ్యక్తిగతంగా దోషి కాదనే వాదన ఎట్లాగైతే కాంగ్రెస్‌ను కాపాడలేకపోయిందో, ఈసారి కూడా అదే జరిగింది. ఇటువంటి నేపథ్యాల మధ్య 2014లో మోదీ ఇచ్చిన 'న ఖావూంగా, న ఖానే దూంగా' అనే ఆకర్షణీయమైన నినాదాత్మక హామీ ఓటర్లపై చాలా ప్రభావం చూపింది. ఆ తర్వాత కాలానికి సంబంధించి వివరమైన చర్చలోకి ఇక్కడ వెళ్లలేము గానీ, కొన్ని విషయాలను పేర్కొనాలి. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రపంచ దేశాలలో 2015లో మన అవినీతి ర్యాంకింగ్ 61 కాగా, 2022లో 85కు, 2023లో 93కు పతనమైంది. ఇవి ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ లెక్కలు. దేశ ప్రజలకు మోదీ చేసిన ఒక ఆకర్షణీయమైన వాగ్దానం స్విట్జర్లాండ్‌తో సహా ఇతర దేశాలలోని రహస్య బ్యాంకు ఖాతాలలోని నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి భారతీయుని ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేయగలనని. అది జరుగకపోగా ఇప్పుడా ప్రస్తావన అయినా చేయటం లేదు. ఆ నల్లధనం ఇంకా పెరిగిపోతున్నదని, మారిషస్ వంటి రూట్లలో దానిని ఇక్కడికి తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని, ఇటువంటివారితో బీజేపీకి సంబంధాలున్నాయని విమర్శకుల ఆరోపణ. టీడీపీ ఎంపీగా ఉండి బీజేపీలో చేరిన ఒకరిపైనా ఈ ఆరోపణలు ఉండటం తెలిసిందే. బీజేపీలో చేరగానే ఆ కేసులు ఏమైనదీ తెలియదు. ఇది చాలదన్నట్టు, తమ రూ.15 లక్షల వాగ్దానం కేవలం ఎన్నికల మాట అని సాక్షాత్తూ హోంమంత్రి అమిత్ షా ఆ తర్వాత ప్రకటించారు. ఇక, పెద్దనోట్ల రద్దుతో అవినీతి సొమ్ము అంతా బయటకు రాగలదనే వాదన ఒట్టి బోగస్‌గానే తేలటం తెలిసిందే. మరొకవైపు ఈ కాలమంతా బీజేపీ ఆశ్రిత పెట్టుబడిదారుల సంపదలు ఎంత శరవేగంగా పెరుగుతూ వస్తున్నాయో కూడా తెలిసిందే. అవినీతిపై ప్రధాని మోదీ గత పదేండ్లుగా సాగిస్తూ వస్తున్న పోరాట చరిత్రకు ఇవి కొన్ని మచ్చుతునకలు. ఇటువంటి మహత్తర పోరాట నేపథ్యం




నుంచి ఆయన 'జైలా, బెయిలా' హెచ్చరికను చూడవలసి ఉంటుంది. ఇక్కడ ప్రధానంగా రెండు విషయాలు మనసుకు వస్తాయి. ఒకటి, దర్యాప్తు సంస్థల నుంచి అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు బీజేపీలో చేరిన వెంటనే ఆ కేసులు రద్దు కావటం, లేదా దీర్ఘకాలం పాటు పెండింగ్‌లో పడిపోవటం. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు. అవి అనేక పత్రికలలో వస్తున్నవే కూడా. అయినప్పటికీ 3వ తేదీ నాటి ప్రధానమంత్రి ప్రతిజ్ఞతో ఒక సందర్భం వచ్చినందున మరొకమారు చెప్పుకొందాం. రెండవది, ఎన్నికల బాండ్లు. ఇటీవల సుప్రీంకోర్టు ఆ చట్టాన్నే రద్దు చేయటంతో పాటు, వరుస ఉత్తర్వులతో స్టేట్‌బ్యాంక్ మెడలు వంచి దారికి తెచ్చేవరకు రహస్యంగా సాగిన ఆ లావాదేవీలలో బీజేపీ ఏ విధంగా లాభపడిందో కనీసం ఒక మేరకు దేశం గమనించింది. అన్ని వివరాలకు సంబంధించిన పరిశోధనలు ఇంకా సాగుతున్నాయి. మోదీ ప్రభుత్వం 2017లో ఆ పథకాన్ని తెచ్చినప్పుడు చెప్పినమాట, రాజకీయ పార్టీలకు కంపెనీలు గానీ, వ్యక్తులు గానీ ఇచ్చే విరాళాలు ఇక పారదర్శకంగా ఉండగలవని. అవినీతి చోటుచేసుకోబోదని. కానీ అందుకు విరుద్ధంగా అంతా రహస్యంగానే సాగటం ఒకటైతే, ఏ విధంగా కంపెనీలను, వ్యక్తులను బెదిరించి, కేసులను ఒక ఆయుధంగా ప్రయోగించి, కాంట్రాక్టులను సాధనాలుగా ఉపయోగించి బాండ్లు సంపాదించారనేది రెండవది. ఈ చీకటి కోణాలపై పరిశోధనలు ఇంకా సాగుతున్నాయి. విషయం ఏమంటే, ఇటువంటి పచ్చి అవినీతి వ్యవస్థకు అధ్యక్షుడైన మోదీ.. జైలా, బెయిలా చెప్తూ, అవినీతిపరులకు గల అవకాశాలు రెండేనని, తాను అవినీతిని ఎంతమాత్రం సహించబోనని, అవినీతిపరులపై చర్యలు తీసుకొని తీరగలనని భీకరమైన ప్రకటనలను అలసట లేకుండా, విన్నవారు ఏమనుకోగలరన్న భీతి లేకుండా చేస్తున్నారు. బాండ్ల సొమ్ము బీజేపీకి ఎవరి నుంచి ఎప్పుడెప్పుడు ఎంతవచ్చింది, అందుకు గల సందర్భాలు ఏమిటనే వివరాలు ఇప్పటికే అనేకం బయటకువచ్చాయి. పరిశోధనలు పూర్తయి అంతా తెలియవచ్చినప్పుడు, బీజేపీ నీతి ప్రవచనాలు, ఆచరణల గురించి దేశం మరింత తెలుసుకోగలదు. ఇటువంటిదే ఈడీ, సీబీఐ, ఐటీ కేసులు, బీజేపీలో చేరికలు, తదనంతరం కేసు మాఫీల ఉదంతం. ఇది 'వాషింగ్ మెషిన్' తంతుగా కూడా పేరుగాంచింది. ఈ వివరాలు ఇటీవల వెల్లడవుతున్నవే అయినా, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక తాజా కథనాన్ని చూడండి. దాని ప్రకారం.. మోదీ మనకు నీతి పాఠాలు చెప్పి అధికారానికి వచ్చిన 2014 నుంచి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతిపక్ష నాయకులలో 25 మంది బీజేపీలో చేరగా, అందులో 23 మందికి విముక్తి లభించింది. వారిలో అజిత్ పవార్, హిమంత బిశ్వశర్మ, సువేందు అధికారి, సీఎం రమేశ్, నవీన్ జిందాల్, దిగంబర్ కామత్, ఛగన్ భుజ్‌బల్, అశోక్ చవాన్, తాపస్ రాయ్, సుజనా చౌదరి, ప్రఫుల్ పటేల్, బీఎస్ బొమ్మై, శివరాజ్‌సింగ్ చౌహాన్, నారాయణ రాణే, జనార్దనరెడ్డి, పెమా ఖండూ వంటి హేమాహేమీలున్నారు. మరొక విశేషం చూసి ఆశ్చర్యపోకండి. ఆర్థిక సంబంధమైన నేరాల దర్యాప్తులు కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోకి వస్తాయి. ఆ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఆమె కొద్దిరోజుల కిందట ఒక ఇంగ్లీష్ చానల్ అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ.. అవినీతి ఆరోపణలు ఉన్నవారైనా, సీబీఐ కేసులను ఎదుర్కొంటున్నవారైనా, ఎవరినైనా సరే తమ పార్టీలోకి స్వాగతిస్తామని ప్రకటించారు. ఈ ప్రశ్నలను పదేపదే వేసినా కూడా ఆమె అదే సమాధానాన్ని ఎంతో నిశ్చలంగా, దృఢంగా చెప్పారు. అది విన్నవారికి ఊపిరి బిగపట్టి నమ్మశక్యం కానట్టు తోస్తే అది ఆమె బాధ్యత కాదు. ఆ విధానం తనది కాదు గనుక. ఆ విధానం జైలా, బెయిలా తేల్చుకోండి అని నిందితులను హెచ్చరిస్తూ, ఈ రెండు మార్గాలే కాదు, మూడవది కూడా ఉంది సుమా అనే సుస్వాగత సూచనలు చేసేవారిది.

# ఉద్ధవ్ ఠాక్రే,శరద్ పవార్‌కు జీవన్మరణ సమస్య



ముంబై,మహారాష్ట్రలో ఈ లోక్‌సభ ఎన్నికలు రెండు ప్రధాన పార్టీల భవితవ్యాన్ని తేల్చబోతున్నాయి. దశాబ్దాలుగా మరాఠా నేలపై ప్రభావం చూపిన శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లకు అసలైన వారసులెవరో ప్రజాక్షేత్రంలో తీర్పు రానున్నది. మాజీ ముఖ్యమంత్రులు ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. రెండు పార్టీలను చీల్చి బీజేపీతో జతకట్టిన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. ప్రజామద్దతు తమకే ఉందని నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష పెడుతున్నాయి. కోర్టు తీర్పులు, స్పీకర్ నిర్ణయాలు, ఎన్నికల సంఘం ఆదేశాలు ఎలా ఉన్నాయి.. శివసేనకు అసలు వారసుడు ఉద్ధవ్ ఠాక్రేనా? ఏక్నాథ్ షిండేనా ? ఎన్సీపీకి ఇప్పటికీ నాయకుడు శరద్ పవారేనా? అజిత్ పవారా? అనేది ప్రజలు తేల్చబోతున్నారు. వచ్చే ఏడాది జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఈ లోక్‌సభ ఫలితాల ప్రభావం ఉండనుంది.

### ఉద్ధవ్‌వర్సెస్ షిండే

ఆరు దశాబ్దాల క్రితం బాల్ ఠాక్రే స్థాపించిన శివసేన పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని 2022లో ఏకంగా పార్టీనే చీలిపోయింది. బాల్ ఠాక్రే కుమారుడు ఉద్ధవ్ ఠాక్రే నుంచి శివసేన పార్టీని, జెండాను, గుర్తును, ముఖ్యమంత్రి పదవిని ఏక్‌నాథ్ షిండే లాక్కున్నారు. తామే బాల్ ఠాక్రే సిద్ధాంతాలకు వారసులమని, తమదే అసలైన శివసేన అని ఇటు ఉద్ధవ్, అటు ఏక్‌నాథ్ షిండే చెప్పుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ప్రజలు ఈ విషయంలో ఒక తీర్పు ఇవ్వనున్నారు. అందుకే, ఇద్దరూ లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్)తో కలిసి బరిలో దిగుతున్న శివసేన(ఉద్ధవ్ వర్గం) 19 - 21 సీట్లలో పోటీ చేయాలనుకుంటున్నారు. బీజేపీ, ఎన్సీపీ(అజిత్ పవార్) పొత్తుతో కలిసి శివసేన(ఏక్‌నాథ్ వర్గం) 12-14 స్థానాల్లో పోటీ చేయనుంది. పోటీ చేస్తున్న సీట్లలో ఎక్కువ సీట్లు గెలుచుకోవడం ద్వారా పట్టు నిలుపుకోవాలని ఉద్ధవ్, ఏక్‌నాథ్ కోరింది. ముఖ్యంగా ముంబై, పుణె నగరాల్లో తమ బలాన్ని చాటుకోవాలని ఇరువురూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

### ఎన్సీపీ భవిష్యత్తు నిర్ణయించిన 'బారామతి' రాజకీయ

ఐదు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న శరద్ పవార్‌కు 83 ఏళ్ల వయసులో అసలైన పరీక్ష ఈ లోక్‌సభ ఎన్నికల ఎదురవుతోంది. తన సోదరుడి కుమారుడు అజిత్ పవార్ ఎన్సీపీని చీల్చి అసలైన ఎన్సీపీ తనదేనని చెబుతున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో తన బలాన్ని చాటుకోవాల్సిన అవసరం శరద్ పవార్‌కు ఏర్పడింది. ఎన్సీపీ తనదేనని ప్రజల్లోనే నిరూపించుకోవాలని అజిత్ పవార్ అన్నారు. శివసేన(ఉద్ధవ్), కాంగ్రెస్‌తో పొత్తుతో ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) 9 - 10 స్థానాల్లో పోటీ చేయనున్నది. శివసేన(ఏక్‌నాథ్), బీజేపీతో జట్టుకట్టిన ఎన్సీపీ(అజిత్ పవార్ వర్గం) 5 స్థానాల్లో పోటీ చేయనున్నారు. ముఖ్యంగా శరద్ పవార్ కంచుకోట అయిన బారామతి స్థానంలో ఇప్పుడు అసలైన ఎన్సీపీ ఎవరిదో తేల్చేయనున్నది. ఇక్కడ శరద్ పవార్ ఆరుసార్లు, ఆయన కూతురు సుప్రియ సూలే మూడుసార్లు గెలిచారు. మరోసారి తన కూతురు సుప్రియ సూలేను శరద్ పవార్ బరిలో నిలిచారు. అజిత్ పవార్ తన సతీమణి సునేత్రను పోటీ చేస్తున్నారు. ప్రత్యక్షంగా సుప్రియా, సునేత్ర మధ్య పోటీనే అయినప్పటికీ పరోక్షంగా ఇది శరద్ పవార్, అజిత్ పవార్ మధ్య పోరు. కంచుకోటలోనే ఓడించడం ద్వారా శరద్ పవార్ రాజకీయ జీవితానికి చెక్ పెట్టాలని అజిత్ పవార్‌తో పాటు బీజేపీ కూడా భావిస్తున్నది.

### గుర్తులతోనే అసలు సమస్య

పార్టీల్లో చీలికల ద్వారా రాజకీయ ఎదురుదెబ్బలు తిన్న ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌కు ఎన్నికల గుర్తులు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారాయి. శివసేన గుర్తు అయిన విల్లు, బాణం శివసేన(ఏక్‌నాథ్ షిండే)కు ఎన్నికల సంఘం కేటాయించింది. శివసేన(ఉద్ధవ్)కు కొత్తగా 'మండుతున్న జ్యోతి' గుర్తును ఇచ్చింది. ఎన్సీపీ గుర్తు అయిన గడియారం ఇప్పుడు ఎన్సీపీ(అజిత్ పవార్)కు వెళ్లింది. ఎన్సీపీ(శరద్ పవార్)కు కొత్తగా 'బాకా ఊదుతున్న మనిషి' గుర్తును

# పెన్షన్ పంపిణీలో నేతల రాజకీయాలు

అమరావతి,రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాటికి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ 94 శాతం లబ్దిదారులకు అందజేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రూ.1,847.52 కోట్లు నగదును పింఛనుదారులకు అందజేశామన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛనుదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు పింఛన్ల పంపిణీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడందారుణం.. -రాష్ట్రంలో ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్‌ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి తప్ప తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. మిగిలిన లబ్దిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటుంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్దిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్దిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూవున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టు లో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వోద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌ఛైర్‌కు పరిమితమైనవారు వగైరాలకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం. ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం. గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్దిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి.

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

కర్నూలు, దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని చెప్పారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ఫిబ్రవరి నెల నుంచి జూన్ వరకు ప్రతి ఏటా ప్రత్యేక అలవెన్సులు ఇచ్చేవారు. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి నుంచి మే వరకు 30 శాతం, జూన్‌లో 20 శాతం వేసవి భత్యం అందించేవారు. ఎన్ఐసి సర్వర్ ద్వారా పనులు కేటాయించడంతో వేసవి భత్యాన్ని తొలగించారు. గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. కొలతలు, నిబంధనల ప్రకారం పని చేస్తే ఇప్పటి వరకు రోజుకు రూ.272 వేతనం ఇచ్చేవారు. ఈ నెల 1 నుంచి రూ.28 పెంచుతూ ప్రభుత్వం జిఒ జారీ చేసింది. దీంతో రోజూ వారీ వేతనం రూ.300కి పెరిగింది. అయితే, పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.

# మారిన ఎన్నికల తీరు

బెజవాడ: రాష్ట్రం విడిపోయి పదేళ్ళయింది.. కులం మాత్రం కలిసికట్టు-గానే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఐక్యత, ఆధిపత్యం ఎక్కడా చెక్కు చెదరకపోగా ఇపుడు మరింత ధృఢంగా మారింది. ఏపీలో రాజకీయ ఆధిపత్యవర్గంగా, పాలక కులాలుగా ముద్రపడ్డ రెడ్డి, కమ్మ సామాజికవర్గాలు అసెంబ్లీలో అత్యధికస్థాయి ప్రాతినిధ్యంతో తమ ప్రాబల్యాన్ని నిరూపించుకుంటు-న్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా వారికున్న పట్టు- రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా కొనసాగుతుంది. టీ-డీపీ అధికారంలో ఉంటే కమ్మలదీ, వైసీపీ అధికారంలో ఉంటే రెడ్లదే హవా. రాష్ట్ర విభజన అనంతరం 2014లో జరిగిన విభజిత ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీ-డీపీ అధికారంలోకి వచ్చింది. 2014లో 175 అసెంబ్లీ స్థానాలకు గాను 40 మంది రెడ్డి, 33 మంది కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున 31 మంది, టీ-డీపీ తరపున 9 మంది.. మొత్తం 40 మంది రెడ్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందగా టీ-డీపీ తరపున 29 మంది, వైసీపీ తరపున ముగ్గురు, బీజేపీ తరపున ఒకరు.. మొత్తం 33 మంది కమ్మలు ఎమ్మెల్యేలుగా గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజికవర్గాలు తమ హవాను కొనసాగించాయి.2019 అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గానికి చెందిన 48 మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందగా కమ్మ సామాజికవర్గానికి చెందిన 17 మంది శాసనసభ్యులుగా గెలుపొందారు. 2019లో తెలుగుదేశం ఓడిపోవటంతో అసెంబ్లీలో కమ్మ సామాజికవర్గ ప్రాతినిధ్యం తగ్గుముఖం పట్టింది. అయినా గెలిచిన టీ-డీపీ గెలిచిన 23 స్థానాల్లో 11 మంది కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు కావటం విశేషం. వైసీపీ నుంచి కూడా కమ్మ సామాజికవర్గానికి చెందిన ఆరుగురు గెలుపొందటంతో మొత్తం 17 మంది అసెంబ్లీలో అడుగపెట్టారు. 2019 ఎన్నికల్లో కేవలం వైసీపీ తరపున 48 మంది రెడ్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఆ ఎన్నికల్లో 49 మంది రెడ్లకు వైసీపీ టికెట్లు- ఇస్తే ఉరవకొండ నుంచి పోటీ- చేసిన విశ్వేశ్వర్ రెడ్డి తప్ప మిగతా 48 మంది రెడ్లు గెలుపొందారు. వీరిలో రాయలసీమకు చెందిన రెడ్లు 31 మంది ఉంటే కోస్తా జిల్లాలకు చెందిన రెడ్లు 17 మంది ఉన్నారు. కమ్మ, రెడ్లు కలిపి 2014లో 73 మంది గెలిస్తే 2019లో 67 మంది గెలిచారు. 175 సీట్లు-న్న ఏపీ అసెంబ్లీలో ఈ రెండు కులాల ప్రాతినిధ్యం 40 నుంచి 45 శాతం ప్రాతినిధ్యం వారిదే. 2024 ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు సీట్లిచ్చిన సరళిని పరిశీలిస్తే 2014, 2019లో కమ్మ, రెడ్లు ఏ స్థాయిలో అత్యధిక ప్రాతినిధ్యాన్ని పొందారో ఈ ఎన్నికల్లోనూ ఏ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినా అదే స్థాయి ఆధిపత్య సంఖ్యతో అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉంది.

34 మంది బీసీలు

ఏపీ అసెంబ్లీలో 2019 ఎన్నికల ద్వారా 34 మంది బీసీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా అడుగుపెట్టారు. 28 మంది వైసీపీ తరపున గెలిస్తే ఆరుగురు టీ-డీపీ నుంచి బరిలో నిలిచి గెలుపొందారు. 29 మంది ఎస్సీలు, 7 గురు ఎస్టీలు, 25 మంది కాపులు, నలుగురు క్షత్రియులు, నలుగురు ఆర్యవైశ్య, ఇద్దరు బ్రాహ్మణులు, ఒక వెలమ, నలుగురు ముస్లింలు ఎమ్మెల్యేలుగా గెలుపొంది అసెంబ్టీలో అడుగుపెట్టారు. ఈ సారి ఎన్నికల్లో అధికారపార్టీ వైసీపీ సోషల్ మెకానిజమ్‌లో భాగంగా ప్రాబల్యమున్న చోట రెడ్ల ప్రాధాన్యత తగ్గించకుండానే జనరల్ సీట్లలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. 175 సీట్లలో 48 సీట్లను బీసీలకు కేటాయించింది. 20 అన్ రిజర్వ్‌డ్ లోకసభ స్థానాల్లో 11 చోట్ల బీసీలను బరిలోకి దింపింది. ఆయా ప్రాంతాల్లో ప్రాబల్యం ఆధారంగా బీసీల్లోని అన్ని కులాలకు సీట్లు- దక్కేలా జాగ్రత్తపడ్డారు. ఆ స్థాయిలో కూటమి నుంచి కానీ, టీ-డీపీ నుంచి కానీ బీసీలకు సీట్లు- రాకపోవటంతో దీన్ని వైసీపీ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా వాడుకుంటోంది. ఈ నేపథ్యంలో ఏ సామాజికవర్గం నుంచి ఎంతమంది అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తారో, సామాజిక సమీకరణలు ఎన్నికల్లో ఏ స్థాయిలో ప్రభావం చూపిస్తాయో వేచి చూడాలి.

# వైప్లస్ సెక్యూరిటీ ఎందుకు కేటాయించారు?

హైదరాబాద్,దేశంలో ఎన్నికల నగారా మోగడంతో పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. అన్ని పార్టీలు తమ అభ్యర్థుల పేర్లు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో అసదుద్దీన్ ఓవైసీపై పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి మాధవీలతకు రక్షణ కల్పిస్తున్నారు. ఆమెకు వైం భద్రత అందిస్తున్నారు. వీఐపీ సెక్యూరిటీలో భాగంగా 11 మంది ఆమెకు రక్షణగా ఉంటున్నారు.ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీపై పోటీ చేస్తున్న ఆమెకు కేంద్రం పటిష్ట భద్రత ఇస్తోంది. ఆమె రక్షణకు చేయూత అందిస్తోంది. ఆమెకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేయడమే వారి ఉద్దేశం. దీంతో ఆరుగురు సీఆర్పీఎఫ్ పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమె వెంట ఉంటారు. ఐదుగురు గార్డులు ఆమె నివాసం వద్ద కాపలా కాయనున్నారని తెలుస్తోంది.రాజకీయ నాయకులతో పాటు వ్యాపారవేత్తలకు కేంద్రం వైం భద్రత కల్పిస్తోంది. వారి రక్షణ కర్తవ్యంగా భావిస్తోంది. ఇందులో భాగంగానే వారికి ప్రత్యేక భద్రత కల్పించేందుకు ఏర్పాట్లు చేసింది. దీని కోసం వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత తమదేనని చెబుతోంది. ఈనేపథ్యంలో మాధవీలతకు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం అంటోంది.దేశంలో బీజేపీ నేతల పోటీతో వివాదాస్పద ప్రాంతాల్లో రక్షణ ఇస్తున్నారు. ఎంఐఎం పార్టీ నేత అసదుద్దీన్ పై పోటీ చేసిన మాధవీలత కోసం సెక్యూరిటీ కల్పించడం గమనార్హం. దేశంలోని చాలా ప్రాంతాల్లో కూడా తమ పార్టీ నేతలు పోటీలో ఉన్న చోట్ల ప్రత్యేక భద్రత ఇవ్వడానికి మొగ్గు చూపుతోంది. దీంతోనే మాధవీలత కోసం సెక్యూరిటీ పెంచింది. ఈ నేపథ్యంలో మాధవీలత రక్షణకు చర్యలు తీసుకుంది.ప్రముఖుల కోసం సెక్యూరిటీ ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. అత్యంత వివాదాస్పదుడైన అసదుద్దీన్ ఓవైసీపై పోటీలో ఉండటంతో వారేదైనా ప్రమాదం తీసుకొస్తారోననే ఉద్దేశంతోనే ఆమెకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇది చాలా ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయమే. అందుకే ఆమెకు రక్షణ కల్పించి తిరగడానికి అవకాశం ఇస్తోంది.

# బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

హైదరాబాద్, తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్

# చేవెళ్ల ఎంపీ స్థానంలో ముక్కోణపు పోరు

హైదరాబాద్, హైదరాబాద్ నగరానికి అనుకుని ఉన్న ఆ నియోజకవర్గం రాజకీయంగా చాలా స్పెషల్. ఒకసారి ఎంపీగా ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన నేత.. ఐదేళ్లు తిరిగేసరికి మరోపార్టీలో జంప్ చేయడం ఆనవాయితీగా మారింది. గతంలోనూ.. ఇప్పుడూ ఇదే సీన్ రిపీట్ అవ్వగా.. ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల తరఫున పోటీ చేస్తున్న వారు కూడా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి మారిన వారే కావడం విశేషం. జంపింగ్ జపాంగ్ రాజకీయానికి కేరాఫ్‌గా మారిన ఆ నియోజకవర్గమే చేవెళ్ల.

ఓ వైపు అభివృద్ధి.. మరోవైపు వెనుకబాటుతనం..

హైదరాబాద్ నగరానికి పశ్చిమ ప్రాంతంలో ఉంటుంది చేవెళ్ల నియోజకవర్గం. నగరంలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు.. చుట్టుపక్కల మూడు గ్రామీణ నియోజకవర్గాలతో చేవెళ్ల లోక్‌సభ నియోజక వర్గం ఏర్పాటైంది. పశ్చిమ రంగారెడ్డి జిల్లాగా గుర్తింపు పొందిన.. ఈ లోక్‌సభ స్థానంలో ఓ వైపు అభివృద్ధి.. మరోవైపు వెనుకబాటుతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నగర పరిధిలోని హైటెక్ సిటీ, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఫార్మాసిటీ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి.ఇక గ్రామీణ ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలు వెనుకబాటుతనంతో మగ్గిపోతున్నాయి. దాదాపు 30 లక్షల మంది ఓటర్లు ఉండే ఈ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. నగరంలోని శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌పాటు మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన మూడు స్థానాలైన వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.

గత రెండుసార్లు కారు జోరు..

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత రెండుసార్లు బీఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. కారు గుర్తుపై 2014లో పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, 2019లో గడ్డం రంజిత్‌రెడ్డి ఎంపీలుగా గెలిచారు. ఐతే అనూహ్యంగా ఈ ఇద్దరూ తమ ఐదేళ్ల పదవీకాలం తర్వాత గులాబీ పార్టీకి బై బై చెప్పేసి.. మరో పార్టీలోకి జంప్ అయిపోయారు. గత ఎన్నికల సమయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రస్తుతం గడ్డం రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కమలం గూటికి చేరగా, ప్రస్తుతం బీజేపీ టికెట్‌పై చేవెళ్లలో అదృష్టం పరీక్షించుకుంటున్నారు.ఇక రంజిత్‌రెడ్డి కూడా సిట్టింగ్ ఎంపీగా బీఆర్ఎస్ టికెట్‌ను కాదని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్నారు రంజిత్‌రెడ్డి. ఇక సిట్టింగ్ ఎంపీ హ్యాండ్ ఇవ్వడంతో గత అసెంబ్లీ ఎన్నికల ముందే బీఆర్ఎస్ లో చేరిన టీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను బరిలోకి దింపుతోంది బీఆర్ఎస్. మూడు పార్టీలు గట్టిగా పోరాడుతుండటంతో చేవెళ్లలో హోరాహోరి పోటీ కనిపిస్తోంది.

కీలకంగా మారిన ఎంఐఎం ఓటర్లు..

ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఎంఐఎం ఓటు బ్యాంకు ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. గత ఎన్నికల వరకు బీఆర్ఎస్‌తో సత్సంబంధాలు కొనసాగించిన ఎంఐఎం.. ఈ మధ్య కాంగ్రెస్ పట్ల సానుకూల వైఖరి ప్రదర్శిస్తుండటం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఎంఐఎం ఓటర్లు ఎటు మొగ్గితే ఫలితం ఆ పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్‌తో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అలర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లక్ష ఓట్లు మాత్రమే తేడా..

ఇక గత అసెంబ్లీ ఫలితాలను కూడా బేరీజు వేసుకుంటున్న అభ్యర్థులు గెలుపు వ్యూహాలను అమలు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి 7 లక్షల 7 వేల 456 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీకి 6 లక్షల 9 వేల 527 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ నాలుగు స్థానాల్లో గెలవగా, కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయకేతనం ఎగరేసింది. ఇక ఎలాగైనా ఎంపీ సీటు దక్కించుకోవాలని కలలు కంటున్న బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 లక్షల 35 వేల 504 ఓట్లు మాత్రమే పడ్డాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లక్ష ఓట్లు మాత్రమే తేడా ఉండటంతో.. ఆపరేషన్ ఆకర్ష్‌ను ముమ్మరంగా చేపట్టిన హస్తం పార్టీ.. పార్లమెంట్ గోల్ కొట్టేందుకు ప్రత్యేక పథకం రచిస్తోందని చెబుతున్నారు.

కేసీఆర్ ఎవరిని నిర్ణయిస్తే.. వారినే గెలిపించిన చేవెళ్ల ఓటర్లు

ఇదే సమయంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో లక్షకు పైగా ఓట్లు తేడా ఉండటంతో



గులాబీ పార్టీ ధీమా ప్రదర్శిస్తోంది. గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లోనూ గులాబీ బాస్ కేసీఆర్ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయిస్తే.. వారినే ఎంపీగా గెలిపించిన చేవెళ్ల ఓటర్లు.. ఇప్పుడు కూడా పార్టీ అభ్యర్థి కాసానిని గెలిపిస్తారని నమ్ముతోంది బీఆర్ఎస్ నాయకత్వం. కాంగ్రెస్, బీజేపీ నుంచి ఒకే సామాజికవర్గ నేతలు పోటీ చేస్తుండడం కూడా బీఆర్ఎస్‌కు అడ్వాంటేజ్ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఆ రెండు పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్లు ఇస్తే.. తాము బీసీని బరిలోకి దింపామని ప్రచారం చేస్తూ ముదిరాజ్ సామాజికవర్గం ఓట్లపై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్.

ఈసారి రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదనే లెక్కలు..

మరోవైపు గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు హ్యాండిచ్చి కాంగ్రెస్ అభ్యర్థిగా మారిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరాజయం పాలైనట్లే.. ఈసారి రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదనే లెక్కలు వేసుకుంటోంది గులాబీదళం. బీఆర్ఎస్ పదేళ్లపాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయంటున్నారు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు..

ఇక టార్గెట్ 14 అంటూ లోక్‌సభపై గురిపెట్టిన కాంగ్రెస్.. చేవెళ్ల సీటును తన ఖాతాలో వేసుకునేందుకు పకడ్బందీగా పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులను మట్టకరిపించాలనే లక్ష్యంతో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డిని పార్టీలో చేర్చుకుని టికెట్ ఇచ్చింది కాంగ్రెస్. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారైన వెంటనే.. రంగంలోకి దిగిన రంజిత్‌రెడ్డి స్థానిక నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా పార్టీలోకి రావడంతో సీనియర్ కాంగ్రెస్ నేతలతో సమన్వయం కోసం అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు రంజిత్‌రెడ్డి. దీనితోపాటు ఎంపీగా ఐదేళ్లపాటు బీఆర్ఎస్ నేతలతో సన్నిహితంగా వ్యవహరించడం వల్ల.. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలు కూడా రంజిత్‌రెడ్డికి బాగా దగ్గరయ్యారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం, పార్టీలకతీతంగా తనకు మద్దతు దక్కుతుందని విశ్వాసంతో ఉన్నారు రంజిత్ రెడ్డి.

అదే.. బీజేపీకి మైనస్..

ఇక భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉన్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డికి నియోజకవర్గంలో విస్తృత సంబంధాలు ఉన్నాయి. ఎంపీగా పని చేయడం, కుటుంబ రాజకీయ నేపథ్యంతోపాటు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బంధుగణం ఉన్న విశ్వేశ్వరరెడ్డి.. వ్యక్తిగత ఇమేజ్‌తో గెలుస్తాననే ధీమాతో ఉన్నారు. గత ఎన్నికల్లో తక్కువ తేడాతో ఓడిపోయారనే సానుభూతితోపాటు ప్రధాని నరేంద్ర మోదీ మ్యాజిక్, జాతీయ అంశాల వల్ల బీజేపీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు విశ్వేశ్వర్‌రెడ్డి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క చోట కూడా బీజేపీ గెలవకపోవడం ఆ పార్టీకి మైనస్‌గా చెబుతున్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమయ్యేందుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి స్థానిక నినాదంతో తన గెలుపు అవకాశాలను మెరుగు పర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

మైనార్టీ ఓటు బ్యాంకు కోసం ఎత్తులు..

మొత్తానికి మూడు పార్టీలు చేవెళ్లలో పాగా వేయాలని తహతహలాడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుంటూ.. వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ ఓటు బ్యాంకు కోసం ఎత్తులు వేస్తున్నాయి. దాదాపు ఐదు లక్షల ఓట్లు ఉన్న మైనార్టీలు ఎవరికి మద్దతుగా నిలిస్తే.. వారికి గెలుపు అవకాశాలు మెరుగయ్యే అవకాశం ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఆ దిశగా పావులు కదుపుతున్నాయి.

# 'కొమురవెల్లి' టెండర్లలో గోల్‌మాల్!..



చేర్యాల,కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవస్థానానికి నిత్యావసర వస్తువుల సరఫరాలో కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం టెండర్లలో కోట్ చేసిన విధంగా సరుకులు పంపిణీ చేయకుండా ఏటా రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు స్వామివారికి శఠగోపం పెడుతున్నారు.నాణ్యమైన వస్తువులు సరఫరా చేయబడిన టెండర్లు దక్కించుకున్నారు.. నాసిరకం వస్తువులు పంపిణీ చేస్తున్నారు. అంతేకాదు.. నాసిరకం వస్తువులకు కూడా మార్కెట్‌లో ధరల కంటే రెట్టింపు రేట్లు వసూలు చేస్తూ దేవస్థానం సొమ్మును లూటీ చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ బడా కాంట్రాక్టర్.. దేవదాయ శాఖతో కుమ్మక్కై.. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల సంస్థ తన గుప్పిట్లో పట్టుకుని ఇలా మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నాసిరకం సరుకుల సరఫరాను అరికట్టాల్సిన దేవాదాయశాఖ విజిలెన్స్, ఇతర శాఖలు నిమ్మకునీరెత్తినట్లు విమర్శలొస్తున్నాయి. కొమురవెల్లి ఆలయానికి పంపిణీ చేసే వస్తువుల హక్కుల టెండర్లను ఆ బడా వ్యాపారికి చెందిన మూడు సంస్థలు 20 ఏండ్లుగా స్వాధీనం చేసుకుంటున్నాయి.తాజాగా 2024-25 సంవత్సరానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఇక దేవాదాయశాఖ కమిషనర్ టెండరు ఖరారు చేస్తే.. గతంలోలాగే టెండరుదారుడు మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే అవకాశం ఉంది, సంబంధిత శాఖ అధికారులు మార్కెట్‌లో ధరలను సరఫరా చేసే వారికి టెండరు అప్పగించాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయానికి నిత్యావసరాలు ఎందుకు?

స్వామివారి బ్రహ్మోత్సవాలతోపాటు మిగిలిన లడ్డూ, పులిహోర, నిత్యాన్నదానం, స్వామివారికి నిత్యనివేదన, వీఐపీలు, భక్తులకు అన్నదానం తదితర వాటి కోసం ఏటా నిత్యావసర వస్తువులు అవసరం అవుతాయి. అధికారులు ఆలయ వస్తువులను నేరుగా కొనుగోలు చేయకుండా, సరుకులు కొనడానికి ఆన్‌లైన్‌లో టెండర్లను పిలుస్తారు. తక్కువ ధరలకు సరుకులను పంపిణీ చేసే పలు వ్యాపార సంస్థలు, ట్రేడర్స్ వారు ధరలను కోట్ చేసి ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు చేస్తారు. పంపిణీదారులు 'ఏపీసీ మరియు హెచ్ఆర్ఐ ఎండోమెంట్స్ ఆక్ట్ 30/87' ప్రకారం.. నిబంధనలకు లోబడి సరుకులు పంపిణీ చేయాలి.అధికారులు ఆలయ ఆన్‌లైన్‌లో దాఖలు చేసిన టెండర్లను తెరిచి అందులో తక్కువకు, ఆలయం పార్మాట్‌లో ఎవరైతే సరుకులు సరఫరా చేయడానికి ముందుకు వస్తారో.. వారికే ఏడాదిపాటు టెండరు హక్కులను అప్పగిస్తారు. కొమురవెల్లికి సిద్దిపేట, గజ్వేల్, చేర్యాల తదితర పట్టణ కేంద్రాలు దగ్గరగా ఉన్నాయి.దీనితో సమీపంలో ఉన్న వ్యాపారులు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు అందించడానికి ముందుకొచ్చుకుంటారు.. కఠినమైన నిబంధనలు వారిని ఆన్‌లైన్‌లో పాల్గొనకుండా చేస్తున్నారు. అయితే.. ఆన్‌లైన్‌లో హక్కులు పొందిన సంస్థ లేదా ట్రేడర్స్ వారు ఆలయవర్గాలు తెలిపిన తేదీ నుంచి సంవత్సరంపాటు పార్మాట్ ప్రకారం ఐఎస్ఐ, బ్రాండెండ్ వస్తువులను సరఫరా చేయాలి. నుంచి ఆలయానికి సరఫరా చేసిన సరుకులను అధికారులు లేదా సెక్షన్ ఇన్‌చార్జి వాటిని పరిశీలించి సెంట్రల్ స్టోర్‌లో భద్రపరిచి రికార్డులో బిల్లు నమోదు చేసిన అనంతరం పంపిణీదారులకు ఆలయం నుంచి చెల్లిస్తారు. సంవత్సరం పాటు సరఫరా చేసే వస్తువులలో కేవలం బ్రహ్మోత్సవాల కాలంలోనే మూడో వంతు వినియోగిస్తారు. ఇదేఅదనుగా భావించి పంపిణీదారులు నాసిరకం వస్తువులను సరఫరా చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు.

ఫార్మాట్‌లో ఒకటి. సరఫరా చేసేది

ఆలయ అధికారులు ఆలయ ఆలయానికి నిత్యం కావాల్సిన సరుకులను తయారు చేసి ఓ పార్మాట్ తయారు చేసి, ప్రతి ఒక్కరికి పంపిణీ చేసే వారికి అందిస్తారు. కానీ.. పార్మాట్ ప్రకారం సరుకులు పంపిణీ కావడం లేదు. ఆలయానికి దాదాపు 52 నిత్యావసర వస్తువులు, కవర్లు పంపిణీ చేయాలి.

# రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం

న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

వైసిపి పాలనలో అంధకారంలో రాష్ట్రం

# అక్రమంగా జేబులు నింపుకున్న వైసిపి నేతలు

నంద్యాల,వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మండిపడ్డారు. అక్రమ దారిలో వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. అక్రమార్జన సొమ్మును విదేశాల్లో దాచుకుంటున్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఆమె వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న మిస్బ కుటుంబాన్ని పరామర్శించారు. నంద్యాల అంటే తనకు జ్ఞానాపురం నుంచి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన విధానమే గుర్తుకొస్తుందన్నారు. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని కానీ అక్రమంగా ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వేధింపులతో షేక్ అబ్దుల్ సలాం కుటుంబం సూసైడ్ చేసుకున్న ఘటనను తాను మరిచిపోలేదని తెలిపారు. నూనెపల్లి గ్రామంలోని 21వ వార్డులో రైల్వే ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు టీడీపీ పాలనలో 80టీఎంసీ నీళ్లను రాయలసీమకు వదిలితే వైసీపీ అధికారంలోకి వచ్చాక నీటి కొరత ఏర్పడిందన్నారు. 80శాతం వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నేతలు ఆక్రమించేశారని ఆరోపించారు. దాదాపు 30 వేల ఎకరాలను భూ కబ్జాలు చేశారని వెల్లడించారు. టీడీపీ హయాంలో షరీఫ్ ను శాసనమండలి ఛైర్మన్ గా నియమించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి పథకాన్ని రద్దు చేసి పేదలకు అన్యాయం చేసిందని భువనేశ్వరి ఫైర్ అయ్యారు. చంద్రబాబు మరో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తయ్యేదన్నారు. కాగా.. భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివస్తున్నారు. నారా చంద్రబాబు అరెస్ట్‌తో పలువురు ఆ పార్టీ అభిమానులు గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంతో బాధితులను పరామర్శించటానికి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పరామర్శ యాత్ర నిర్వహిస్తున్నారు.

## నమాజ్ నుంచి వస్తున్న యువతిపై దాడి

అమరావతి,నంద్యాలలో నమాజ్ చేసుకొని వస్తున్న ముస్లిం యువతిని వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అవమానించడాన్ని టీడీపీ తీవ్రంగా ఖండిస్తుందని ఏపీ టీడీపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింల పై దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముస్లింల ద్రోహి జగన్ రెడ్డి అని, ముస్లింలపై జాతి అహంకారంతో జగన్ రెడ్డి అండ్ కో విర్రవీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ముస్లింలను నమ్మకూడదు' అని ముస్లిం జాతిని అవమానించిన వైసీపీకి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.మొన్న శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో వైసీపీ అభ్యర్థి బంధువు వహీద అనే ముస్లిం మహిళపై చెప్పుతో దాడి చేశారని గుర్తుచేశారు. అలాగే గతంలోను వైసీపీ నాయకుల ఒత్తిడి తట్టుకోలేక అబ్దుల్ సలాం కుటుంబం

# బలమైన విపక్షం కూడా అవసరమే!



న్యూఢిల్లీ,ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడటం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కనపడ్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోదీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కనరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్షణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జీఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కనరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించ లేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కనరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోదీ ఆడిందే ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోదీకి ఏర్పడింది. దీంతో మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడి ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

# మెతుకుసీమలో గెలుపు వీరుడెవరో



మెదక్: మెదక్ పార్లమెంట్ స్థానంలో తమ సత్తా చాటేందుకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రతిరోజు కార్యకర్తలతోపాటు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి బిజీబిజీ అయ్యాయి. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఈ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు. ఇప్పుడు మళ్లీ ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిస్తామన్న కాంగ్రెస్ ఈ స్థానంపై గట్టి ఫోకస్ చేసింది. ఎలాగైనా మెదక్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ స్థానం నుంచి అభ్యర్థి ఎంపికలో కూడా జాతీయ స్థాయిలో సుదీర్ఘ చర్చల అనంతరం బీసీ వర్గానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన నీలం మధుకు సీటు కేటాయించింది. ఈ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉం డగా మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్చెరు, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ ఉన్నాయి. వీటిలో దాదాపు 18 లక్షల 19 వేల ఓట్లకు పైచిలుకు ఓటర్లు ఉండగా వీటిలో ఆరు నుంచి ఏడు లక్షల ఓట్లు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందినవి. ఇది కాంగ్రెస్‌కు కలిసివస్తుందని హైకమాండ్ భావించి అభ్యర్థిని ప్రకటించారు. ఇతర రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అయినందున వారికి మరింత బలాన్ని చేకూర్చే అంశంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. అయితే ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు సెగ్మెంట్లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక మెదక్ తప్ప మిగిలిన ఆరు స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది.అయినప్పటికీ ఎలాగైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు విస్తృత ప్రచారాలను నిర్వహిస్తోంది. ఈ పార్లమెంట్ స్థానంలో గెలుపు బాధ్యత మంత్రి కొండా సురేఖకు అప్పగించింది ఆ పార్టీ. ఇప్పటికే ఏడు సెగ్మెంట్లలోని చాలా మంది మాజీ ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, మున్సిపల్ చైర్మన్‌లు గులాబీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ చేరికలతో కాంగ్రెస్ జోరు మీదుంది. ఇదే జోరును ఎన్నికల వర కు కొనసాగిస్తూ ఓటర్లను హస్తం గుర్తుకు ఓటు వేసే దిశగా ఆ పార్టీ పక్కా వ్యూహరచనతో ముందుకు సాగుతోంది.

ఎన్నిక ఏకపక్షమే: బిజెపి

దేశంలో మోడీ చరిష్మా బి జెపి గెలుపునకు బాటలు వేస్తారని ఆ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఎ రఘునందన్‌రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని పార్టీల కంటే ముందు బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగానందన్‌రావును ప్రకటించడంతో ఆ పార్టీ ప్రచారంలో ముందుకు దూసుకుపోతోంది. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న టైటానిక్ షిప్ లాంటిదని, ఆ పార్టీతో అసలు పోటే లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో సంబంధం లేని వ్యక్తిని ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిందని, అతనిని ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ప్రచారం కొనసాగుతోంది. కాలు మొక్కినోళ్లు, మోసగాళ్లు, ప్రజానాయకులు కాలేరని, ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తులు ప్రజాక్షేత్రంలో చిరస్థాయిగా నిలిచిపోతారనే వాదాన్ని రఘునందన్‌రావు బలంగా నమ్ముతున్నట్లు ప్రతి సందర్భంలోనూ ముందుకెళు న్నారు.బిజెపి దేశంలో 400 స్థానాల్లో మెదక్‌ను కూ డా కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ ధీమా వ్యక్తం చేసింది. మరోపక్క కాంగ్రెస్ ప్రభు త్వం వైఫల్యం చెందడం టూ ప్రచారాలు జరుపుతూ ఇందిరాగాంధీ హ యాం నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో కాంగ్రె స్ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గడిచిన పది సంవత్సరాలలో మోడీ హయాంలోనే జాతీయ గుర్తింపు, రైల్వేలైన్లతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈసారి కూడా మోడీ వాదనతో ప్రజలు బిజెపి వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఎలాగైనా మెదక్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం : బిఆర్ఎస్

పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకుగాను ఆరు స్థానాల్లో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు గెలవడంతో గులాబీ పార్టీ వారికి కలిసివచ్చే అవకాశం ఉంది. అందులో మాజీ సిఎం కెసిఆర్ నియోజకవర్గమైన గజ్వేల్, ట్రబుల్ షూటర్ హరీష్‌రావు నియోజకవర్గమైన సిద్దిపేట ఈ పార్లమెంట్ పరిధిలోకి రావడంతో బిఆర్ఎస్ ఇక్కడ గెలుపు ఛాలెంజ్‌గా సాగింది. ఎన్నో ఎన్నికల్లో ఓటమి ఎరగని మామ అల్లుళ్లయిన కెసిఆర్, హరీష్‌లకు ఈ స్థానం లభించడం సవాల్‌గా మారింది. గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేసి, విఆర్ఎస్ పొంది గులాబీ పార్టీలో చేరిన వెంకట్రామిరెడ్డిని తమ పార్టీ అభ్యర్థిగా నిలిపింది. సిద్దిపేట కలెక్టర్‌గా ఉన్నాన మెదక్, సంగారెడ్డి జిల్లాల ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా కూడా వెంకట్రామిరెడ్డి పనిచేయడంతో స్థానికంగా ప్రజాసమస్యలు పూర్తి స్థాయిలో తమ పార్టీ అభ్యర్థులకు తెలుసునని ఇక్కడి ప్రాంత గోడును కేంద్రానికి వినిపించేలా తమ పార్టీ కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతిరోజు మాజీ మంత్రి హరీష్‌రావు దాదాపు ఒకటి నుంచి రెండు నియోజకవర్గాల్లో కిందిస్థాయి కార్యకర్తలతోపాటు ముఖ్య నాయకులను కలుపుకొని సమావేశాలు నిర్వహించి ఎలాగైనా గెలుపు కైవసం చేసుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు బిఆర్ఎస్ మెదక్ సీటును కైవసం చేసుకుంటుందని, ఈసారి కూడా ఈ సీటు తమదేనని ధీమాతో ఆ పార్టీ ముందుకు సాగుతోంది. మొత్తానికి మూడు పార్టీలు ఈ స్థానం కైవసం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మెతుకుసీమ ప్రజలకు ముందు నుంచి ఉద్యమస్ఫూర్తి, చైతన్యవంతులుగా పేరుంది. ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరిని తమ ప్రతినిధిగా లోక్‌సభకు పంపిస్తారో వేచిచూడాల్సిందే.

# నియోజకవర్గానికో..వ్యూహం

హైదరాబాద్ : రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో కనీసం 14 స్థానాల్లోనైనా విజయం సాధించేందుకు పట్టుదల తో రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఉంది. పక్కా ప్రణాళికతో, ఆచరణాత్మకమైన వ్యూహాలు, స్థానిక పరిస్థితుల ఆధారంగా చేసుకొని ఎప్పటి కప్పుడు రాజకీయపరమైన వ్యూహాలు మార్చుకొంటూ నిర్దేశించుకొన్న లక్షాలన్నిసాధించాలన్న పట్టుదలతో ఉంది. ఆ దిశ గా నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోని స్థానిక నేతల నుంచి అడిగి తెలుసుకొని అప్పటికప్పుడు ప్రసంగిస్తూ కేడర్‌కు దిశానిర్ధేశం చేస్తూ ముఖ్యమంత్రి, టిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో కసరత్తులు చేస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారిగా ప్రత్యర్థి పార్టీల్లో ఉన్న నాయకులు, వారి వ్యవహారశైలి, అసంతృప్తి నేతలు, ఆర్ఎస్ఎస్, బిజెపి నేతల బలం, బలహీనతలను తెలుసుకొని నియోజకవర్గాల్లోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా అనుసరించాల్సిన రాజకీయపరమైన ఎత్తులు, పైఎత్తులపై పార్లమెంట్ నియోజకవర్గాల సీనియర్ నాయకులు, కేడర్‌తో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు.లోక్‌సభ సెగ్మెంట్‌లలోని సామాజికాంశాలు, ఏయే సామాజిక వర్గంలో ఏ పార్టీ వైపు ఉంది, ఏయే సామాజిక వర్గం రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంటుందో కూడా తెలుసుకొని వారందరినీ కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకు ఓటు వేసే విధంగా అనుసరించాల్సిన విధివిధానాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్ధేశం కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివరించారు. అందులో భాగంగానే ఆదివారం సికింద్రాబాద్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి కావాలని సమావేశమయ్యారు. అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి ఈ రెండు నియోజకవర్గ నాయకులకు దిశా నిర్ధేశం చేశారు.సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న మూడు కాంగ్రెస్ పార్టీ బలం ఈనెలల్లో పెరిగిందని, అసెంబ్లీ ఎన్నికల కంటే ప్రస్తుతం కేడర్ బలంగా తయారైందని నాయకులంతా సద్వినియోగం చేసుకోవాలని సిఎం రేవంత్ ఆ నియోజకవర్గానికి సూచించారు. ఈ ఎన్నికల్లో 14 ఎంపి స్థానాలు తగ్గకుండా మనం గెలవాలని ఆ దిశగా కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సిఎం రేవంత్ సభ. అయితే సికింద్రాబాద్ అభ్యర్థిగా ఇప్పటికే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేయాలన్న కండిషన్‌ను విధించినట్లు తెలిసింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేయడానికి సుముఖత వ్యక్తం చేయడంతో ఆయన్ను అభ్యర్థిగా మార్చుతారా లేదా అన్నది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.ఆదివారం జరిగిన సికింద్రాబాద్ నియోజకవర్గ సమావేశంలో దానం నాగేందర్ కూడా హాజరుకావడంతో అభ్యర్థి మార్పుపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోందని కాంగ్రెస్



పార్టీలు ఉన్నాయి. అయితే ఈ సమావేశంలో మాత్రం సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి మార్పు ఉండదని సిఎం రేవంత్ స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా పోటీలో పాల్గొన్న అభ్యర్థులు ఈసారి కచ్చితంగా ఓడిపోయిన స్థానాల్లోనూ కాంగ్రెస్ ఓటు కచ్చితంగా సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థికే పడేలా కృషి చేయాలని సిఎం రేవంత్ ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులకు సూచించినట్లు తెలిసింది.జూబ్లీహిల్స్ నుంచి పోటీచేసిన అజరుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్‌ఖాన్,సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మీలు కూడా ఈ సమయంలోనే ఉన్నారు.

ఈసారి వరంగల్ సీటును కచ్చితంగా గెలుచుకోవాలి: సిఎం రేవంత్

ఇక వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేస్తుండగా ఈ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంత్రి కొండా సురేఖతో పాటు సలహా నరేందర్‌రెడ్డి ప్రభుత్వదారుడు ఈ సందర్భంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎం రేవంత్ వీరితో పలు చర్చలు జరిపినట్లు తెలిసింది. వివిధ పార్టీల నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకునేలా చూడాలని సిఎం వారికి దిశానిర్ధేశం చేసినట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులకు తగ్గిన ఓటింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించాలని సిఎం రేవంత్ సూచించారు. ప్రస్తుత వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థి దొరికే అవకాశం లేకపోవడం, ఓటు బ్యాంకు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతుందని, ఈ నేపథ్యంలోనే కడియం కావ్య గెలుపు సునాయాసంగా మారిందని, ఈ నేపథ్యంలోనే కడియం కావ్య గెలుపు సునాయాసంగా ఉందని, దీనిని మనకు అనుకూలంగా మలుచుకోవాలని సిఎం వారితో ఉన్నట్లు తెలిసింది. వరంగల్ సీటును ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ గెలుచుకునేలా సీనియర్లందరూ సమష్టిగా పనిచేయాలని సిఎం రేవంత్ సూచించారు.

# వైసీపీని ర్యాగింగ్ చేసిన పవన్...!



అమరావతి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటన. ఆయన డైరెక్ట్ గా అనకాపల్లి లో దిగిపోయారు. ఆయన టీడీపీ కూటమి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పవన్ వైసీపీ నేతలను ప్రభుత్వాన్ని పట్టుకుని ర్యాగింగ్ చేశారు. అనకాపల్లి అంటే ఒకప్పుడు బెల్లం గుర్తుకు వచ్చేదాని ఇపుడు కోడి గుడ్డు గుర్తుకు వస్తోందని ఆయన సెటైర్లు వేశారు. పరిశ్రమల మంత్రిగా అనకాపల్లికి చెందిన గుడివాడ అమర్నాథ్ ఉన్నారు. ఆయన పరిశ్రమల గురించి ఒక సందర్భంలో మాట్లాడుతూ కోడి గుడ్డు పెట్టాలంటే పొదగాలి అంటూ చాలా ప్రోసెస్ చెప్పారు. ఆ తరువాత ఆయనకు కోడి గుడ్డు మంత్రి అన్న పేరు సోషల్ మీడియా పెట్టేసింది. ఇపుడు అది బాగా స్థిరపడిపోయింది. దాంతో దాన్ని పట్టుకుని పవన్ కళ్యాణ్ కోడి గుడ్డు అంటూ ఎద్దేవా చేశారు. అనకాపల్లి అంటే కోడి గుడ్డే కనిపిస్తోందని అభివృద్ధి లేకుండా పెద్ద గుడ్డు పెట్టేశారు అని కామెంట్స్ చేశారు. అనకాపల్లి బెల్లం మార్కెట్ కి బెల్లానికి ఏ మాత్రం విలువ లేకుండా చేశారు అని ఆయన చెప్పారు. వీరికి బెల్లం కంటే కోడి గుడ్డు ఎక్కువ అని విరుచుకుపడ్డారు. ఇక జగన్ ని పట్టుకుని ఆయన ముఖ్యమంత్రి కాదు సారా వ్యాపారి అని ఘాటైన పదజాలాన్నే ఉపయోగించారు. అమ్మ ఒడి పథకం అని ఒక వైపు చెబుతూ నాన్న తడి పధకాన్ని కూడా అమలు చేసి లక్షల కోట్లు దోచుకున్నారని పవన్ కళ్యాణ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి అధికారం ఇస్తే భూములు దోచుకున్నారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీకి భూములు దోచుకోవడానికా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి లేదు, ఏమీ లేదు అంటూ ఆయన వైసీపీ ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు. కోడి గుడ్డు మంత్రి ఒక్క రోడ్డుని కూడా వేయ లేకపోయారు అని గుడివాడ మీద ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం ని అనకాపల్లికి ఇచ్చిన ఉపయోగం ఏమిటి అని ఆయన నిలదీశారు. మొత్తం మీద చూస్తే వైసీపీ ప్రభుత్వం మీద పవర్ ఫుల్ పంచ్ డైలాగులతో పవన్ హాట్ కామెంట్స్ చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అనకాపల్లిని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు ఆయన మాట ఇచ్చారు. సాక్షాత్తు కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదంలో అనకాపల్లి బెల్లం ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా అనకాపల్లి పేరును మరింత విఖ్యాతి గాంచాడు పవన్ హామీ ఇచ్చారు. అనకాపల్లిని ఎన్ని రకాలుగా ముందంజలో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ఖమ్మంలో తేలని అభ్యర్థి..కాంగ్రెస్ సీటు కోసం నేతల్లో పోటీ

ఖమ్మం,ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను




ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

# కశ్మీర్ లోయలో మూడు స్థానాలకు పిడిపి అభ్యర్థులు



శ్రీనగర్ : కశ్మీర్ లోయలో మూడు లోక్‌సభ స్థానాలకు పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులను ఆదివారం ప్రకటించారు.అనంత్‌నాగ్ నియోజకవర్గం నుంచి పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ పోటీ చేస్తారు. శ్రీనగర్ నుంచి పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వహీద్ పర్రా, బారాముల్లా నుంచి రాజ్యసభ మాజీ సభ్యులు మీర్ ఫయజ్ పోటీ చేస్తారని పీడీపీ పార్లమెంటరీ బోర్డ్ చీఫ్ సర్తాజ్ మద్నీ ఉన్నారు. జమ్ము రీజియన్ లోని ఉధంపూర్, జమ్ము స్థానాల కాంగ్రెస్ అభ్యర్థులకు పిడిపి మద్దతు ఇస్తుందని ముఫ్తి, మద్నీ విలేఖరుల ఏర్పాటు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com